గాయపడిన 108 టెక్నీషియన్ కి 25వేలు ఆర్థిక సాయం

కొత్తపేట,పెన్ పవర్ జూలై23
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం 108 అంబులెన్స్ లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న పి గన్నవరానికి చెందిన మెడిధ రాంబాబు విధి నిర్వహణలో రోగిని ఆసుపత్రికి తీసుకుని వెళ్ళే సమయంలో ప్రమాదవశాత్తు ఆయన పాదం లో ఎముక చిట్లడం జరిగింది. గాయపడి కదలలేని పరిస్థితుల్లో ఉన్న రాంబాబు ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. అతని ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడంతో అది గమనించిన 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లోని తోటి ఉద్యోగస్తులు మంగళవారం అతని కలిసి యోగక్షేమాలు తెలుసుకుని, వైద్య ఖర్చులు నిమిత్తం మేడిధ రాంబాబుకు 23000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.ఈకార్యక్రమంలో

బి. జితేంద్ర, డి. రాంబాబు, యమ్. భద్ర రావు,పి. ప్రవీణ్, ప్రేమ్ కుమార్ , జిల్లా, రాష్ట్ర కమిటీ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం

వేతన జీవులను నిరాశ పరచిన కేంద్ర బడ్జెట్

- రాష్ట్రానికి నిధుల కేటాయింపుపై హర్షం
- ఏపీ ఎన్జీ.జీ.ఓ.సంఘం పలమనేరు తాలూకా అధ్యక్షుడు ఆనందబాబు

పలమనేరు జూలై 23,(పెన్ పవర్):కేంద్రప్రభుత్వం మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఉద్యోగ వర్గాలకు తీవ్రనిరాశ పరిచిందని పలమనేరు తాలూకా ఏపీఎన్జీజీఓ సంఘం అధ్యక్షులు కె.ఆనందబాబు పేర్కొన్నారు. అధికశాతం మంది ఆదాయపు పన్ను కట్టే పాత విధానంలో ఎటువంటి సవరణలు చెయ్యకుండా, తక్కువ శాతం మంది మాత్రం పన్ను కట్టే నూతన విధానంలో కొన్ని రాయితీలు కల్పించిన కేంద్రనిర్ణయం వల్ల, ఉద్యోగవర్గాలకు,పన్ను చెల్లింపు దారులకు ఎటువంటి ఉపశమనం కలగలేదని తెలిపారు. అంతేకాక కోట్లాది మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరే పాత పెన్షన్ పునరుద్ధరణపై ఎటువంటి సానుకూల ప్రకటన కూడా చెయ్యకపోవడం వల్ల ఉద్యోగ వర్గాలకు తీవ్ర అసంతృప్తి కలించే బడ్జెట్ గా ఉందన్నారు. అయితే పీకల్లోతు కష్టాల్లో ఉన్న విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి విభజన హామీల అమలులో భాగంగా అమరావతి రాజధాని నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్టుకు, పరిశ్రమల స్థాపనకు, వెనుక బడిన జిల్లాలకు ప్రత్యేక నిధుల కేటాయింపులుకై బడ్జెట్ లో ప్రాధాన్యం కల్పించడంపై హర్షం వెలిబుచ్చారు.

ఏపీకి ఇచ్చేది గ్రాంటా? అప్పా? తేల్చండి

- తిరుపతి ఎంపీ గురుమూర్తి

పెన్ పవర్ - తిరుపతి, జూలై 23:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నేటి కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి స్పందించారు. ఏపీ రాజధాని నిర్మాణానికి నేరుగా సాయం అందిస్తామని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పకపోవడం శోచనీయమన్నారు. మల్టీ లేటరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల ద్వారా రూ. 15 వేల కోట్ల ఆర్థిక మద్దతు అందిస్తామని కేంద్ర మంత్రి పేర్కొనడం గమనార్హమని అన్నారు. రాజధాని నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు గ్రాంటా? లేక అప్పా? అనేది తేల్చాలని డిమాండ్ చేశారు.
ఎట్టి పరిస్థితుల్లోనూ అప్పు భారాన్ని మోపవద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గ్రాంట్ రూపంలోనే ఇవ్వాలని ఆయన కోరారు. పోలవరాన్ని పూర్తి చేస్తామని పదేళ్లుగా కేంద్రం చెబుతోందని గురుమూర్తి అన్నారు. పోలవరానికి నిధులిస్తున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. పోలవరాన్ని నిర్దేశిత సమయంలోపు పూర్తి చేస్తామని ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం చెప్పలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఏపీ విభజన సమస్యల పరిష్కారానికి పదేళ్లుగా పార్లమెంట్‌లో వైసీపీ పోరాడుతోందని ఆయన గుర్తు చేశారు. అయినప్పటికీ కేంద్రం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. పదేళ్లుగా రాష్ట్రానికి ఆర్థికంగా ఫెసిలేట్ ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. అలాగే వెనుకబడిన జిల్లాలకు ఎంత మేరకు సాయం చేస్తారనే విషయమై స్పష్టత లేదన్నారు.
ప్రస్తుత బడ్జెట్‌లో పోలవరానికి అవసరమైన నిధులు ఇస్తామన్నారే తప్ప, ఎంత ఇస్తారనే దానిపై కేంద్ర ఆర్థిక మంత్రి క్లారిటీ ఇవ్వలేదన్నారు. ఏపీతో పోలిస్తే బీహార్ రాష్ట్రానికి అత్యధిక ప్రాజెక్టులు ఇచ్చారన్నారు. ఏపీకి అన్యాయం జరిగిందని తేలితే వైసీపీ సమష్టి పోరాటానికి దిగుతుందని తిరుపతి ఎంపీ హెచ్చరించారు.

కేంద్రం సహకారంతో అమరావతికి మహర్ధశ

బిజెపి శ్రీకాళహస్తి నియోజవర్గ సోషల్ మీడియా కన్వీనర్ జి. పాండు...

పెన్ పవర్ - శ్రీ కాళహస్తి.జూలై 23:
ఆంధ్రుల రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర బడ్జెట్ లో 15 వేల కోట్లు కేటాయించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని సాకారం అవుతుందని బిజెపి శ్రీకాళహస్తి నియోజవర్గ సోషల్ మీడియా కన్వీనర్ జి పాండు అన్నారు.
కొత్త గా ఏర్పడిన ఏ రాష్ట్రానికి ఇవ్వని రీతిలో నిధులు కేటాయించడం డబల్ ఇంజన్ సర్కార్ ద్వారానే సాధ్యం అయ్యింది అన్నారు. భవిష్యత్తు లో అమరావతి కి ఇంకా నిధులు కేటాయిస్తాం అని చెప్పడం ద్వారా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూల దృక్పథం చూపారని జి. పాండు అన్నారు.
ఆంధ్రప్రదేశ్ కి పెద్ద పీట వెయ్యడం ద్వారా ప్రధాని మోడీ గతంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చి నట్టయ్యింది అని అన్నారు. రాష్ట్ర విభజన ద్వారా ఆంధ్రుల కి జరిగిన నష్టాన్ని భర్తీ చేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా వెనుక బడిన జిల్లాలకి నిధులు కేటాయించడం హర్ష దాయకమని అన్నారు.

పోలవరం జీవనాడి

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం మోడీ వరం అని జగన్ హయాంలో పడకేసిన పోలవరం పనులు ఇక శరవేగంగా నడవడానికి కావాల్సిన సంపూర్ణ సహకారం ఇవ్వడానికి కేంద్రం మరింత తోడ్పాటు అందించడం శుభ పరిణామం అన్నారు.
రాబోయ్యే ఐదేళ్లలో కేంద్రం నుండి పెద్దఎత్తున నిధులు ఆంధ్రప్రదేశ్ కి రానున్నాయి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కి లక్షాలది ఇళ్ళు కేటాయించడం ద్వారా పేదల ఇళ్లకు తగు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని అన్నారు. ముద్రా పథకం క్రింద 20..లక్షల వరకూ ఋణ సదుపాయం కలిపించడం ద్వారా బడుగుల కు మేలు జరుగుతుందని,విదేశీ విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విదేశాలకు

వెళ్లి చదువు కొనే అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. రైతులకు, మహిళలకు పెద్ద పీట వేసేలా %మీవీజు% లకు ప్రాధాన్యత ఇవ్వడం పారిశ్రామిక రంగం కి పెద్ద పీట వెయ్యడం ముదావహం అన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్స్ అభివృద్ధి చేస్తాననడం చాలా ఉపయోగం అన్నారు. ఆంధ్రప్రదేశ్ యువత ఉపాధికి కేంద్రం ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయించిన మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..జి పాండు.

వైద్యఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా వైద్యాధికారిణి

పలమనేరు జూలై 23,(పెన్ పవర్):నియోజకవర్గ పరిధిలోని గంగవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం స్థాయిలోని అంగన్వాడీ కార్యకర్తలకు మరియు వైద్యసిబ్బందికి జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిని ప్రభావతిదేవి ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ ఆరోగ్యకార్యక్రమాలపై సమీక్షాసమావేశం నిర్వహించారు.
ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భవతులను సకాలంలో పరీక్షలు చేసి ఆర్.సి.హెచ్.పోర్టల్ నందు అప్డేట్ చేసి వారికి అందాలసిన వైద్యసేవలు మరియు పోషకాహార పదార్థములను అంగన్వాడీ సిబ్బంది ద్వారా అంద జేయాలనన్నారు. అలాగే ప్రతి గర్భవతిని గర్భసమయంలో నాలుగు సార్లు తప్పనిసరిగా ఆసుపత్రి నందు పరీక్షలు చేయించుకోవాలన్నారు.ప్రతినెలా 9వ తేదీన జరుగు ప్రధానమంత్రి మాతృత్వ సురక్షఅభియాన్ కార్యక్రమమునకు తీసుకొని రావాలని సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. ప్రతి గర్భవతి ప్రభుత్వ ఆసుపత్రి నందు కాన్పులు చేసుకోవాలని తెలియజేశారు. ప్రస్తుతం చేయుచున్న అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ కార్యక్రమమును త్వరితగతిన పూర్తిచేసి ఆన్లైన్లో పొందు పరచాలని సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బందికి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన వైద్యులు జె.శ్రీనివాసులు, పలమనేరు స్త్రీ శిశుసంక్షేమ అధికారిని మాధవీలత,సూపర్ వైజర్ పుష్ప,ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి, అలాగే వైద్యసిబ్బందితో బాటు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మారేడుపల్లె వైద్యశిబిరం తనిఖీ

గంగవరం పంచాయతీ మారేడుపల్లెలో జరుగుతున్న వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ప్రభావతిదేవి తనిఖీ చేశారు. ఫ్యామిలీ డాక్టర్ ఫిజీషియన్ కార్యక్రమం జరుగుచున్న తీరు, అలాగే అక్కడ ప్రజలకు అందుతున్న సేవలను గురించి ఆరాతీసి సంతృప్తి వ్యక్తంచేశారు. 104వాహనంలో గల ఈసీజీ మిషన్ ను పరీక్ష చేసి వాటియొక్క రిపోర్ట్స్ ను తనిఖీ చేశారు. గ్రామస్థాయిలో వైద్యారోగ్యశాఖకు సంబంధించి ప్రజలకు అందవలసిన సేవలను వారికందేటట్లు చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని సూచించారు. ఆమె వెంట వైద్యులు డాక్టర్ లహరి,వైద్యసిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీలోని అక్రమ దుకాణాల తొలగింపు

పారిశుద్యంతోనే ప్రజారోగ్యం సాధ్యం

సీజనల్ వ్యాధుల కట్టడికి పంచాయతీ శాఖ అధికారులు

పలమనేరు జూలై 23,(పెన్ పవర్):పలమనేరు నియోజకవర్గ పరిధిలోని వి.కోట ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీలోని అక్రమ దుకాణాల తొలగింపును పంచాయతీ ఈ.ఓ. యాదవపతి చేపట్టారు. వి.కోట పట్టణ స్థాయిలో సమర్థవంతమైన పాలనలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా,పన్నుల వసూలు,సచివాలయ సిబ్బంది హాజరు బాధ్యతగా తమ విధులను నిర్వహించాలని ఆయన కోరారు.
ఈసందర్భంగా ఎన్.టి.ఆర్.సర్కిల్లో నుండి పోలీస్ వీధిలో నిరంతరాయం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడేది. ఇందుకు కారణం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణానికి ఆనుకొని ఉన్నస్థలంలో కొంతమంది దుకాణాలు ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఇబ్బంది పెట్టేవారు.ఇది గమనించిన పంచాయతీ సిబ్బంది మరీయ్ సర్పంచ్ అక్కడ దుకాణాలను తొలగించి పేరుకుపోయిన చెత్తతో బాటు డ్రైనేజీను తొలగించారు.ఈ రహదారిలో బాలికల ఉన్నతపాఠశాల, బాలికల వసతిగృహం వేణుగోపాలస్వామి గుడికి వెళ్లే బాటసారులకు ఇబ్బంది కలగడం వలన, ఈరహదారిలో అక్రమ దారులను తొలగించి కాలువలను పరిశుభ్రం చేసి ప్రభుత్వ ఆసుపత్రికి అందం చేకూర్చారు. అలాగే గత వారం రోజుల నుండి 30 మంది కార్మికులతో పారిశుద్ధ్య నిర్వహణ,సీజనల్ వ్యాధుల కట్టడికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆక్రమణలు తొలగించి, చెత్తా చెదారంతో బాటు మురుగునీటి కాలువలు శుభ్రం చేయిస్తున్న అధికారులను, పాలకులను స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.

జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు ఉందా నీకు!!

తిరుపతి పార్లమెంటు యస్టీ సెల్ అధ్యక్షులు.యం సుబ్బయ్య .

పెన్ పవర్ - శ్రీ కాళహస్తి టౌన్,జూలై 23.తెదేపా తిరుపతి పార్లమెంటు యస్టీ సెల్ అధ్యక్షులు.యం సుబ్బయ్య మంగళవారం పాత్రికేయులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి కి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు ఉందా అని ప్రశ్నించారు..
ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తుల్లో ఎవరైనా ఉన్నారంటే మొట్టమొదటి వరుసలో జగన్మోహన్ రెడ్డి ఉంటారని అన్నారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో నీ బూతుల మంత్రులతో గౌరవ సభను కౌరవసభగా మార్చి, సభ్య సమాజం తలదించుకునే లాగా అసెంబ్లీని మార్చిన నువ్వు రాజ్యాంగం, విలువలు గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని అన్నారు. సభా సాంప్రదాయాలు తెలియని నువ్వు, సభలో ఎలా ప్రవర్తించాలో ముందు అది నేర్చుకుని తరువాత ప్రజాస్వామ్యం గురించి మాట్లాడితే బాగుంటుందని అన్నారు..
నిన్నటి వరకు పోలీసు వ్యవస్థను నీ చెప్పు చేతుల్లో పెట్టుకొని, ఆనాటి ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై ఇష్టానుసారం కేసులు పెట్టి జైలుకు పంపించిన నువ్వు ఈరోజు అదే పోలీసులకి నీతులు చెప్పడం చూస్తుంటే చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు.
ఒక ఐఏఎస్ అధికారిని మోకాలు పై కూర్చోబెట్టిన నువ్వు ఈరోజు పోలీసులకు మూడు సింహాల గురించి చెప్తుంటే సభ్య సమాజం సిగ్గుతో తలదించుకుంటుదన్నారు.అసెంబ్లీని బాయ్ కట్ చేయడానికి ఏదో ఒక కారణం కావాలి కాబట్టి వినుకొండ విషయాన్ని తెరపైకి తీసుకొచ్చి ఢిల్లీలో ధర్నా చేస్తానంటున్నావు, అదే పల్నాడు ప్రాంతంలో చంద్రయ్య పీక కోసిన రోజు, డాక్టర్ సుధాకర్ ని పిచ్చివాడిగా ముద్ర వేసి నడిరోడ్డుపై బట్టలిప్పిన రోజు, సుబ్రహ్మణ్య%శీ% అనే డ్రైవర్ని శవాన్ని మీ ఎమ్మెల్సీ డోర్ డెలివరీ చేసిన రోజు, అమర్నాథ్ గౌడ్ అనే పిల్లవాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టిన రోజు ప్రజాస్వామ్య విలువలు ఏమయ్యాయి జగన్ మోహన్ రెడ్డి అని ప్రశ్నించారు.
ప్రజాస్వామ్య విలువలు గురించి మీ దగ్గర నేర్చుకోవాల్సిన కర్మ ఈ రాష్ట్ర ప్రజలకు పట్టలేదని, ప్రజాస్వామ్యం గురించి నువ్వు ఎంత తక్కువ మాట్లాడితే నీకే అంత మంచిదని హితవు పలికారు..